Cawasjee Jamsetjee & Co, Chief Agents for the Deccan, Oriental Life Office East Street, Poona 1	D D Jatkar, Cash Collecting Agent, 752 Residency Road, Hyderabad Deccan

M. RAGHAVENDRA RAO, B A. LL. B,
149 Sultan Bazar, Hyderabad Dn
Inspector & Organiser for H E H, the Nizam's Dominions.

Other cash collecting arrangements in the Dominions — Secunderabad & Nanded—Imperial Bank of India. Warangal, Aurangabad & Jalna—Central Bank of India	For credit to Messrs CAWASJEE JAMSETJEE &Co,

Singareni Collieries:— V Nagabhushanam, Agent, Oriental Life Office.
The Oriental Government Security Life Assurance Co Ltd.
Established 1874 Head Office Bombay
Manager H. EDWIN JONES, F F A., A. I A
The Oriental Govt. Security Life Assurance Co., Ltd.,
BOMBAY.

కలరా కలరా
భయములేదు భీతిచెందకుడ
కలరాకు దివ్యౌషధము
విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలదు

గ్రహణి, అతిసారం, కలరా రక్తవిరేచనములు ... అజీర్ణము ... తథ్యము ... ఉపయోగించి ... చూచుకొనుడు ... అందరు ... ప్రత్యేకముగా ...

సోల్ ఏజెంట్లు: విక్టర్ అండ్ కో
హైదరాబాదు దక్కన్
మహాబూబ్ ... విక్టర్ ...
సుల్తానుబజారు

పిల్లరు, గిల్లరు, పిండిమరలు, బిల్లిమోటారు, నాకపంపులు, పుల్లీలు, షాఫ్టింగులు మొదలగు మిషనరీసామానులు సరసమైన ధరలకు మా వద్ద దొరుకును

ది. దక్కన్ మిల్ స్టోర్సు
౭౦ ఎ. జేమ్సుస్ట్రీటు
సికింద్రాబాదు

సికింద్రాబాదు

అమావాస్య సమావేశము

రసాభాసముగుట

[విలేఖరి]

తిరుమలగిరి ౧౩-౪-౩౭

౧౧-౪-౩౭ సాయంత్రము సికింద్రాబాదు కోపరేటివ్ ఆలయమునందు పండిత ఉమామహేశ్వరుల ఉపన్యాససభ సమావేశమైనది.

ప్రతి నెల అమావాస్యనాడు ఉపన్యాసములు జరుపుటయు సభ్యులకు ప్రశ్నించుటకధికారములేదని శాసించుటయు, యిచ్చవచ్చినట్లు ఎంతకాలముగా ఉపన్యసించుటయు పరిపాటి. యీసారికూడ సభ్యులకు ప్రశ్నించుటకధికారమివ్వబడినది. యీ అవకాశమును పురస్కరించుకొని, యెన్నడురాని సంస్కారులనేకులు సభనలంకరించిరి.

ఉపన్యాసమునందలి విషయమునుగురించి యెవరికి సభలోనుంచి వక్రప్రశ్నలయాలుదేరెను. "ప్రశ్నకు ప్రత్యుత్తరము వెంటనే చెప్పగలము, కాని, వ్రాతమూలముగా ప్రశ్నింపవలెనని కరపత్రమునకలదని" ఉపన్యాసకుడనెను, కరపత్రములోనిట్లున్నది. సభ్యులకు ప్రశ్నించుటకధికారము కలదు. వ్రాతమూలకముగ ఆప్రశ్నలు మాకు తెలుపవచ్చును.

వ్రాతమూలకముగానూ, ముఖాముఖిని ప్రశ్నించుటకున్నూ రెండువిధముల అధికారమున్నదని పృచ్ఛకుడు వాదించెను. అధికారము లేదని, సనాతనిష్టురొక్కిపెట్టున గల్లంతుజేసిరి. తప్పక అధికారమున్నదని సంస్కారులను తెచిరి. సభలో గందరగోళముజరిగి, అతి కష్టముమీద చిరకశాంతించి, ప్రశ్నలు, అనేకులు గాక శ్రీయుత శ్యామరావుగారిద్వారా అడుగుటలును, వాటికి ప్రత్యుత్తరమొసగుటలును ఒప్పించబడి, ఉపన్యాసము సాగింపబడెను.

యెంతచెప్పినను, ఉపన్యాసకుడు, యితర పృచ్ఛకుల తరుపున, శ్రీయుత శ్యామరావుగారు నాలుగైదుసారులు ప్రశ్నించినను, సరకుగొనక మీప్రశ్నకు యిదుజవాబువవియు. మీ సందేహము తీరునవియు, యిదసిద్ధముని, నిర్ధారణమేదియు చెప్పక, సంస్కారులఉద్దేశములను, భావముల నుద్దేశించి, హేళనగా ప్రసంగించుటయు, సభ్యులనుత్రేజితపరచి, సభలో మరల గల్లంతు జరుగునట్లుజేసెను మరల సభలో శాంతి యేర్పడి ఉపన్యాసము కొనసాగింపబడెను.

ఉపన్యాసకుడిట్లనె, "ఉదీర్ష్వ నార్యభి జీవలోకం" అను మంత్రము వివాహమోదకి, మంత్రమునకు కృత్రిమార్ధముల చెప్పనారంభించెను. యిదిసభ్యులకొంతమాత్రము తృప్తిపరచనికారణముగా, ఉపన్యాసకుడు చెప్పుఅర్థము సరికాదనియు ఆమంత్రార్థము విధంతుస్త్రీని వివాహమాడనిచ్చగించు మరియొక పురుషుని వివాహమాడుమనియెననియు ఒప్పబడియున్న స్త్రీ మరల పాణిగ్రహణము చేయకోరుట అనుమనియు సంస్కారులువాదించిరి.

మరియొక సభ్యుడు ప్రశ్నించుచు భర్త మరణించిన స్త్రీని భార్యమరణించినపురుషుని పెండ్లియాడుమని, అమంత్రమున కర్థమేలతియరాదనిరి "అయితే యిపుడు చేయుచున్న వితంతువివాహాలటుల నే చేయుచున్నారా" అని ఉపన్యాసకుడనెను.

శ్లోకార్థము నుచ్చరించునపుడు, మీరటుల చేయుచున్నారాయని అడుగుటలో అర్థము లేదనియు, ఈవివాహములను శాస్త్రపద్ధతిగా జరుగుటలేదనియు మరియొక సభ్యుడనెను.

ప్రశ్న పరంపరలకుతాళజాలక, ఉపన్యాసకుడును, సభా కార్యదర్శులుమకలసి ఉపన్యాసము విరమించుకొనిరి.

వింతయేమన సనాతనిష్ఠపార్టీలో ముసలితనమున పెండ్లియాడినవారును, పసిపిల్లలను పెండ్లియాడినవారును, వ్యభిచారులును, జూదగాండ్రను, వీరలంతు శాస్త్రోక్తముగా నడచువారినా? యిట్టివారని ఉపన్యాసకుడుమండలించి, యీపర్వులు శాస్త్రవిరుద్ధములు, ధర్మవిరుద్ధము లనిబోధించి, సన్మార్గమునయేల ప్రవేశపెట్టలేదు? పైగ, వితంతువులను భార్యమరణించిన పురుషులకే పెండ్లిజేయుచున్నారాయని ప్రశ్నించుటయు, కాలికి నవముత్రాగినటుల మంత్రములనిజార్థమును కప్పిపుచ్చి ప్రజలనువంచించుటయు అన్యాయము.

ముత్తాత పెండ్లి

(స్వకీయ విలేఖరి)

అరుమలగిరి ౧౪-౪-౩౭

సాంఘిక దురాచారములవడుగంటెందుకు హరివిలాసశారదాచట్టము బిల్లు నొకప్రక్కన అముల్లోనుండ ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలకు మూడుకాళ్ల ముదుసలులకిచ్చి, ముత్తైదువులజేసి ముచ్చటముతముగింపకముందే వితంతువులగావించి, వినోదమొందించు మామాంసకసనాతనులకంకుశమైనిలయమునట్టి పునర్వివాహ చిత్తుశాసనమునొకప్రక్క నీరాష్ట్రమున నంగికరించి యుండ సికింద్రాబాదుపురమున నొలుసుగి నరసింలు అను వైశ్యపుంగవుడు సుమారు ౭౦ సంవత్సరములవృద్ధుడై, బ్రిటీషు ప్రాంతమునగల శ్రీరంగపట్టణమునకేగి సుమారు ౧౫సంవత్సరములకుమించి, రజస్వలయైనకన్యను,వివాహమాడి పెండ్లికుమారుడై,కన్యాకయుమునకు కొన్ని వేలుచెల్లించి స్వగృహమునకువిచ్చేసిరి. వీరి వివాహము సనాతనులుగూడ నంగీకరించలేదు. కొందిమంది డబ్బాశగలకృతిను సనాతనులుమాత్ర మంగీకరించి, కార్యమును కొనసాగించి ధైర్యమును పొగడుకొనుచున్నారు. యీవార్త వినిచింతించనివారుండరు.

మషీరాబాద

శ్రీ సీతారామకల్యాణ మహోత్సవము

హావలిజిల్లా శాగాయకుతాలూకాలో చేరియున్న మషీరాబాద నీళ్ళఖజానసమీపమందు శ్రీసీతారామకళ్యాణోత్సవము యీ ఈశ్వర నామసంవత్సర చైత్ర శు॥ ౯ (౧౫ ఖుర్దాదు సణ ౧౩౪౬ ఫ.) సోమవారంఉదయం నుండిజరుగును. ఆఉదయం కళ్యాణమహోత్సవం, రాత్రి ౯ గంటలనుండి సీతాకళ్యాణము హరికథ, చైత్ర శు॥ ౧౦ మంగళవారం రాత్రి ౯-౩౦ గం॥ నుండి మందిర సమాజమువారిచే "సతీసక్కుబాయి" నాటకము ప్రదర్శింపబడును, ౧౧ బుధవారం శ్రీగోపాలకృష్ణ భక్తసమాజమువారిచే "సర్కసు" చేయబడును, ౧౨ గురువారం రాత్రికి మందిరసమాజమువారిచే "శ్రీకృష్ణలీల" నాటకము ప్రదర్శింపబడును. ౧౩ శుక్రవారం సాయంత్రం ౪ గంటలనుండి హనుమంతసేవ, ౧౪ శనివారం రాత్రి కిరీటోత్సవము, ౧౫ ఆదివారం ఉదయం చక్రవరి, రాత్రికి దోపోత్సవము, చైత్ర బ॥ ౧ సోమవారంరాత్రికి శృంగారడోలోత్సవము.

టప్పా స్థాపితము

పరీక్షార్థము నియమింపబడిన గుల్బర్గా జిల్లాలోని ఖాజాపల్లిలో టప్పాఖానాను శాశ్వతపరచిరి

ప్రకటన

(హైద్రాబాదు పురపాలకశాఖ)కై ౧౩౪౭ ఫసలినుండి ౧౩౪౯ ఫసలీ వరకు కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనుటకు దీనివలన తెలియచేయుట యేమనగా, పురపాలక సంఘము యొక్క ౧౩ ప్రాంతములకు, వేరువేరుగా పురపాలకసంఘచట్టము ౧౧, ౧౨ దఫాల ననుసరించి ప్రతిప్రాంతమునకు వేరుగా ఓటిచ్చువారిపట్టికను సిద్ధపరచి అచ్చొత్తింపబడినవి. ఆపట్టికను ప్రజలకందరికి తెలియుటకుగాను ౧౬దఫానుసరించి బహిరంగస్థలమందుంచబడినది ఓటు పట్టిక ౧కిరు౨ిలు యిచ్చిన పై కార్యాలయమున లభించగలదు

ఖుర్దాదు ౯ } పురపాలక
౧౩౪౬ ఫ } సంఘాధ్యక్షుడు

ప్రకటన

ఇందువలన సమస్త వ్యవహారస్థులకు తెలియపరచడ మేమనగా అక్కినేపల్లి పుల్లయ్య నాకు సంబంధించిన మధిర గోండపహాడు-నిజాం యిలాకా-మరియు గోనికిపాడు, జయంతి తిరూరు తాలూకా, కృష్ణజిల్లాలో నున్న జిన్నింగు ఆయిల్ రయిసు-ప్రెసింగు మిల్లుల మరియు బెజవాడలోని దుకాణములో నా నయిబునుంచి యేజంటుగా నియమింపబడి పనిజరుపుచుండెను. కొన్ని కారణములవలన అతనిని నాకు సంబంధించిన పనులలోనుంచితొలగించ నయినది-కావున ముందునుంచి అతనునావెపు నుంచి యేవ్యవహారమును కూడా జరుపుటకు అధికారికాడని అతనిచే యేవ్యవహారమయినను దాని లాభ నష్టములు మరియు దాని బాధ్యతతో నాకు యేవిధమయిన సంబంధం వుండజాలదని యింనువలన సమస్త వ్యవహారస్థులకు తెలియజేయడ మవుచున్నది.

ఇట్లు
పింగిలి వెంకటరామారెడ్డి
దేశముఖు వడ్డేపల్లి-వరంగల్

ఖానుసాహెబ్ గునుపల్లి అనంత పద్మనాభస్వామి గుప్తగారు

ఆరకాట్టి చక్రవర్తిగారి పట్టాభిషేక మహోత్సవములో పాల్గొనుటకు యీ నెల ౨౨వ తేదీన యింగ్లండుకు పయనమయ్యెదరు, అమెరికాలోనుగల ముఖ్యనగరములగూడ తిలకించెదరు. వీరు నిజాంరాష్ట్ర విఖ్యాతాంధ్ర వైశ్యులు.

(గ్రంథాలయ సమాచారములు)

మద్రాసు, ఏప్రిలు —

ఇప్పుడు శివ-శివ-కాశీవారు శ్రీ మహావీర పీఠ జైన గ్రంథాలయమును, సాహిత్యమండలి గ్రంథాలయములను సోదాచేసి ఇదివరకెంతవ సంవత్సరములో కాంగ్రెసు చేసిన సంపూర్ణ స్వాతంత్ర్య ప్రమాణము వ్రాసిన పుస్తకములు వశము చేసికొనుటకని తెలిసియున్నది డా॥ పట్టాభి సీతారామయ్యగారు వ్రాసిన కాంగ్రెసు చరిత్ర మొదటి ప్రతిలో యీ స్వాతంత్ర్య ప్రమాణమున్నందుచే అప్రస్తకము ప్రభుత్వ వశము చేసికొనిరి. అసఫ్ అలీగారు వ్రాసిన "ఢిల్లీకా రాజ్‌నైతిక్ ఇతిహాస్" అను పుస్తకమును మహావీర గ్రంథాలయము నుండి తీసికొనిపోయిరి

గవర్నరు ఉపన్యాసమునకు కాంగ్రెసువారు హాజరు కాకుండుట

షిల్లాంగు, ఏప్రిలు —

అస్సాం శాసనసభను రెండుశాఖలసంయుక్త సమావేశమందు గవర్నరు ఉపన్యసించిన పుడు కాంగ్రెసువారెవ్వరును హాజరు కాలేదు పిమ్మట ప్రభుత్వమువారు తమపాలిని బాధితులకు తగినంత సహాయము చేయలేదను విషయమై అభిశంసన ప్రతిపాదనము ఆలోచనకు రాగా అనాయాసముగ మంత్రి విచారణచేసి వాగ్దానము చేయుటచే తీర్మానము ఉపసంహరించుకొనబడెను.

సామ్యవాదులకు ధనికు లీయదగిన సమాధానము

బిర్లాగారి ఉపన్యాసము

న్యూఢిల్లీ, ఏప్రిలు —

ధనికు లందరు లేకుండగ సామ్యవాదులు కలిసి కట్టుగా పనిచేయుట చిరకాలం - జీవించు టావశ్యకమని జి డి బిర్లాగారు అఖిలభారత వాణిజ్యవాణిజ్యసంఘ వత్సర వార్షికోత్సవమున నధ్యక్షత వహించి చెప్పిరి

ప్రస్తుతము సామ్యవాదులు, ప్రభ (ధనవంతుల) మొదటిశత్రువులనే సిద్ధాంతమును నెన్నెలికొనుచున్నారు. పండిత జవహర్లాలు నెహ్రూగారు ఈవిషయమును నాలోచించి, వలసలను ధనవంతుల తెగనడుగు భేద మేర్పరచిరి సామ్యవాదు లెంత యేమున్నా, ధనవంతులును అంతటివారే.

సామ్యవాదిని మనము విమర్శించుకొని ఈ తీర్మానమువలన ప్రయోజనము లేదు ధనికులునిర్వహించవలసిన విధులున్నవి ఇంకను ఎక్కువ పరిశ్రమలు ఏర్పడిన భారతీయులకు పనికల్పించవలయును. సామ్యవాదులు చెదిరిపోవుట ఎన్నడును జరుగ తక్కురలేదు.

సామ్యవాదము కమ్యూనిజంకన్న మనకు ఏదో ఇద్దఉపద్రవము తెచ్చునటకంటె, మన లోకమునవిధులను గుర్తించుట అవసరము సామ్యవాదులు సంఘశత్రువులు కాదు వారు ఉద్రేకముతో ఉపన్యసించుచు దేశమున కనిరి సాధ్యపరిచేస్తూ సాధించునని చెప్పుదురు వారివరిట్లుటకంటె, మనమునూరి ఎక్కువ ప్రజాసేవ చేసి వారికి మిమ్ము సామ్యవాదుల సహాయుకొనవలయును అందు కు మనలో సమానత్వమును గురించి ఆలోచించుకొనుటకు ప్రయత్నించవలెను. అప్పుడే ధనికులు అభివృద్ధినొందగలరు.

తిరువాన్కూరు శాసనసభ ఎన్నికలు

తిరువాన్కూరులో శాసనసభ కెంద్ర ఎన్నికలు జరుగుచున్నవి.

భారతదేశములో మోటారు ప్రమాదములు

ఇండియా అన్ని ప్రాంతములలోను, మోటారుభీమాకమిటీ వారు ప్రచారము చేసి, పెద్ద విచారణజరిపి ఈ క్రిందిసంగతుల సుగమనించిరి ఇండియాలో 10,000 లకు 93 గురు మోటారు ప్రమాదములవలన మరణించి యున్నారు ప్రపంచమంతటిలోను ఇండియాలోనే ఎక్కువ మంది మోటారుబండ్లవలన మరణమందుచున్నారు ఇండియాతరువాత ఇటలీలో 10,000 లకు 59 4 మంది మరణించుచున్నారు ప్రపంచమంతటికి తక్కువ మరణములు న్యూజిలెండులో 10,000 లకు 7 4 మాత్రమే

మరణము లేకుండ దెబ్బలుమాత్రమే తగిలిన మోటారు ప్రమాదములుకూడ ఇండియాలోనే ఎక్కువ, వానిలో ఎన్నో ప్రమాదములగూర్చి రిపోర్టుకూడ పంపుటలేదు,

ఇప్పటిలోయొకరికైన ప్రమాదము జరిగినచో, దెబ్బతిన్నవానికి, మోటారుయజమానివలనకాని, డ్రైవరువలనకాని, నష్టపరిహారము బహుస్వల్పము ఇదిమోటారుబండ్లకు ఇన్సూరుచేయు ఆచారము ఇండియాలో లేకుండుటవలన వచ్చినది

నిర్బంధ భీమాపద్ధతి

నిర్బంధ భీమాపద్ధతికి స్వల్పలోకపక్షము వారు మోటారు యజమానులు అంత డబ్బున్నవారు కాకపోవుటచేత, ఇన్సూరెన్సు చేయించుటకు శక్తిలేనివారై యుందురని చెప్పెదరు ప్రస్తుతప్రకమునను రెట్లు ఎక్కువయని కొందరు తలప్రిచిపాయపడుచున్నారు ఇన్సూరెన్సుబిల్లు ఇన్సూరెన్సువ్యాపారమంతటిలోను 100 కి 25 కంటె ఎక్కువకమిషను నిర్ణయింపరాదని వాద్దు ఏర్పరగని ఇన్సూరెన్సుమీద 100 కి 10 కంటె ఎక్కువ కమిషను తీసుకొనరాదని కమిటీసి సారసు చేసెను

సహాకార భీమా

బొంబాయి రాజధానిలో సహకారభీమా పద్ధతి బాగుగాపని చేసినది మోటారుయజమానులు కలసి సహకార భీమా వడిపించుచో బాగుగానడచుటకు మంచిఅవకాశములు కలవు

ఒకనిర్బంధభీమా పద్ధతిఏర్పరచినంతమాత్రమునచేత మోటారుప్రయాణములవలని ప్రమాదములుతగ్గిపోవునని తలంపరాదు ఈప్రమాదములు తగ్గించుటకు తగుఏర్పాటులు కొనకపోయినచో, నిర్బంధభీమా చేయుటదుర్లభము,

ఇండియాలో బస్సులమీద ఎక్కువసామానును మనుష్యులనుఎక్కించి ఓవరులోడు చేయుట తేటచూజరుగుచుండును మంచిబండ్లన్నియు ఈ ఓవరులోడువలన పాడైపోవును. ముఖ్యము గా బ్రేకులు, ఇంజను త్వరగాపాడవును బొంబాయిలో ఇటిబండ్లవలన ప్రమాదములు సంభవించినట్లు కమిటీవారు తెలిసికొనిరి కరాచీలో ప్రతిమాసము సరాసరి 15 నెలలలో ఎప్పుడో ఒకప్పుడు ప్రమాదము తప్పదు

పంజాబులో సామానుబండ్లు రాత్రిళ్లు వగరు ఒల్లలులేకుండ పోవుచుండును అదిఒకదేశ ఏమాత్రిపైన అపదలంచినను వారిమధ్య నుండి వేగముగాలోలుదురు ఓవరులోడు వేయకుండ చూచుటకు క్రొత్త ఉద్యోగులు కావలసివచ్చును ఇది అయాసానిక ప్రభుత్వములకే వదిలివేయుచున్నాము కాని, వంతకంటె ఎక్కువశ్రద్ధతీసికొనవలెనని చెప్పిరి

మోటారు యజమానికి ఒక్కొక్కనికి ఒక బండియుండుట ప్రమాదకారణ మగుచున్నది బస్సులలో ప్రయాణము అలస్యమగుట వేళకు సరిగా లేకపోవుట జరుగుచున్నది ఇదిసరిచేయుటకు ఒకయజమానిఒద్దిలో కొన్ని మోటారు లుండుండవలయును వానికి ఒకకాలనిర్ణయ పట్టిక, చారులు ఏర్పరచవలెను దీనివలన బిన్న పెట్టుబడిదారులు నష్టపడరాదు అనేకులు కలిసి ఒకకియాజమాన్యము నంగీకరించవచ్చును ఈపద్ధతులు కొన్నిరాష్ట్రములలో అప్పుడే అమలులోనికి వచ్చినవి ఇప్పటి లోపములన్నియు సవరించి ప్రయాణీకులకు కావలసినఅన్ని సౌకర్యములు కల్పించవలయును

ఏమీతవరు సంపాదనములేని రోడ్డుమీదపట్నానికి ఇన్సూరెన్సు లాభము ఎట్లు కలిగించుటయో యనుకొనుచున్న గురించి చాలచర్చి జరిగినది ఇగ్లండులో ఒక నిపుణునిచే దీనిని పరిష్కరింప బూనుకొనిరి ఇగ్లండులో 6 సంవత్సరముల నుండి నిర్బంధభీమా జరుగుచున్నది అచ్చటి అనుభవములు ఇండియా పరిస్థితులకు సమన్వయింపవలెనిరి

ప్రయాణీకులకు రక్షణల నొసంగుటకు కావలసినశ్రద్ధయంతయు తీసికొనవలెను వానికి లెక్కలేనంతయు పరిశీలనచేసి రోడ్లరాకపోకలు, ఒక్కప్రయాణములు మరింతపక్రమపద్ధతులమీద నడిపించవలయును

ప్రభుత్వము భీమా

కొంగడు ఈ భీమా పద్ధతి ప్రభుత్వమేచేకొనవలయునని కమిటీవారికి సూచించిరి ప్రపంచములో ఏ ప్రభుత్వమును ఈ వ్యాపారము చేపట్టలేదు దానికి చాల అడ్డంకులున్నవి

యునైటెడ్ స్టేట్సు మోటారుసమ్మె ముగిసినది

౮౫,౦౦౦ కార్మికులు పనిలో చేరిరి

లాన్‌సింగు (మిచిగన్), ఏప్రిలు౯ —

అమెరికాలో క్రైస్లర్ సమ్మె ముగియుటకు ఏదో ఒక ఒడంబడిక వ్రాసి సంతకము చేయబడినది క్రైస్లర్ కారాగా ౬౫,౦౦౦మంది పనివారలు యుశరకార్ఖానాలలో ౨౦,౦౦౦మంది యు మరల పనులలో ప్రవేశించిరి

పైఒడంబడికలోని షరతుల ప్రకారము క్రైస్లరు కార్పొరేషను ఆటోమొబైల్ పనివారల యూనియను నిర్మూలింపకలంచిన ఏ సంస్థకును సహాయము చేయుకూడదు, ఈ యూనియనులో యెవ్వరును పనిచేయునని నష్టెకట్టరాదు ఈ విధముగా మార్పిడిగ రెవెనావకాశమును చెన్నెలు మరల నొప్పకుండ జనకపొడిరు

కార్పొరేషను నగల పనివారిని యొల్లకాలము సిసికొనుటయు ఒప్పుకొన్నారి

రెండు పక్షములవారును వారివక్షములలో వ్యాజ్యములు రద్దుచేసికొనుటకు ఒప్పుకొనిరి. ఇంకను కొన్ని విషయములు నిర్ధారణచేసికొనుటయు మరియొక ఒప్పందము తెయారగుచున్నది

మహాత్మునితో నా ప్రసంగము

సత్యముద్గేశ్వర కవులు
(శతావధానులు)

ఈ 3-వ మార్చి 21-వ తేదీని నేను నెల్లూ రునుండి మద్రాసునకు డిల్లీకిపోవు ఎక్స్‌ప్రెస్సులో ప్రయాణముచేయుచుండగా కావలి స్టేషనులో ఆ ఎక్స్‌ప్రెస్సునందే సకుటుంబ సపరివారముగా ప్రయాణము చేయుచున్న గాంధీమహాత్ముని దర్శనము లభించినది. నా చిర్ర కాల వాంఛ తీరినట్లుగా నామహాత్మునితో భాషింపవలయునని ఒకవిధమగు కుతూహలము జనించినది. అందుకు ముందే నన్ను గురించి కొండా వెంకటప్పయ్యగారు మహాత్మునకు కొంతవరకు తెలియపరచిరి. అయినను నాకది లక్ష్యముగునట్లు కనబడలేదు. కాని మహాత్మునితో భాషింపకుండా అట్రైను వదలుటకు నా మనస్సు ఒప్పుకున్నది. ఆ విధముగా ఒక్కొక స్టేషనులోదిగి ఆయనతో భాషింపవలయునని వారి కంపార్టుమెంటువద్దకుపోయి మెట్లపై నిలబడితిని. కాని అవకాశము చిక్కకున్నది. మహాత్ము డెప్పుడైనా నావైపు చూచెనుందునా? అని ఆ శే నిలబడితిని ఇంతలో రైలు కదిలింది అక స్మాత్తుగా ఎక్స్‌ప్రెస్సు అగుటచేత మరింత వడిగా కదిలింది. అందుచేత దిగజాలక అట్లే నిలబడితిని. మహాత్ముడింకను నావంక చూడలేదు, కాని దేశాయిగారు "Danger! Danger! Please get into the train" అని నాతో చెప్పిరి. అంత లోపలకు వెళ్లితిని. ఆ కంపార్టుమెంటు వారికి స్పెషల్‌గా నియమింపబడినదైనను నాకందు కూర్చుండుటకు ఖాళీలేకపోయిన అట్లాగే కొన్ని సెకండులకాలము నిలువబడితిని. కస్తూరిబాయి నాయందు దయయుంచి ఇరువురు గానున్న తానింకొక సీటుకుజరిగి నాకొక బల్ల ఖాళీచేసి ఇచ్చినది అప్పుడామె నాయందు చూపిన దయార్ద్రతకు ఆరువెంచిన నా మనస్సంతోషము నిప్పుడుకూడా మరువలేను. ఇక ముందుసైన ఇట్టివట్టివని వర్ణింపజాలను పత్నీమణి సేవకు వచ్చినది. అట్లా అపెల్లైమండిపోయి అప్పటి

ప్రదేశమందున్న మరియొక డబ్బాలోనికి ఎక్కితిని. కాని ఇంకను మహాత్మునితో మాటలాడవలయునను నా హృదయాందోళన మాత్రము తగ్గలేదు. పైపెచ్చు అందుకుతగిన అవకాశము కొరకే ఎదురుచూడ వలసియున్నది. దీనికి ఇదివరకు ముద్రితమైయున్న ఒక కాగితముమీద "మహాత్మా—నాకు రెండునిముషముల సంభాషణావకాశమిచ్చుటకై ప్రార్థించుచున్నాను. మేము (సత్యముద్గేశ్వర కవులము) తమ జీవితచరిత్రము సంస్కృతములోనికి తర్జుమాచేయుచున్నాము" అని వ్రాసి ఆకాగితమును మెల్లగా ఆయనకు అందునట్లు పంపించితిని. కాని నాకదిలభించునని యేరకమైనా కనబడలేదు. అయినను సైనికముగా "గాంధీగారు రమ్మనుచున్నారండి" అని ఒక వాలంటీరు వచ్చి పిలిచెను. కాని నాకు నమ్మకింకనులేక అట్లే కూర్చున్నాను. అంతట మరియొక వాలంటీరు వచ్చి అర్ధకాగితము చేతికిచ్చి "అయ్యా మహాత్ముని సెలవుతీసుకుని దయచేయుడు" అని పిలిచెను. అప్పుడులేచి మహాత్ముని సన్నిధికి వెళ్లితిని. వెళ్లి ఆయనముఖముచూచి మాటలాడుటలోనే నా నమస్కరించినది. అప్పుడువారికి తెలుగు రాకపోయినను,

మ. చతురంభోధిపరీత భూవలయ
 రాజ్యంబెల్ల అన్యాంధ్యభూ
పతియై యేలిన భారతభూమ్యుదయకు
 దీవ్యన్మైత్రి సన్మాన సం
గతయుష్మచ్ఛరిత్రాన్వయంబు
 నెప్పుడోకానుంచు ఈనాడె స
మ్మతమైపొందిన నాకిరఃఫలము
 సామాన్యంబె? గాంధీశ్వరా!

ఈపద్యంచదివితిని మహాత్ముడు నన్ను దగ్గర కూర్చుండబెట్టుకొని జనని ప్రముఖమైన పుత్రికనితో భాషించుచున్న సెంతయున్నట్లు మరసముప్పొంగునట్లు మాటలాడెను. పిమ్మట నా చరిత్రను వ్రాయుటకు మీకనుజ్ఞ ఎవరిచ్చిరి? అని సంభాషణారంభముగా ప్రశ్నించిరి. మేమీపాత్రమును అన్నిహక్కులతో మీయాశ్రమమునకు గ్రంథంగా నొసగుటకై వ్రాయమొదలిడితిమి. అంతచే నేటికది అయిపూర్తైనది ఇంకా కొలదికాలములో నే

ముగిసినదికాదా పూర్తికాగలదు. పిమ్మట తమ యాశ్రమమునకు అధ్యాత్మయునకై కొనివచ్చి తమ దర్శనముచేసికొందుము. కనుక మాయీ దత్తముకు సంపూర్ణానుగ్రహమున్నదో అనుమతినీ కాస్తా ఇప్పుడే దయచేయుడు" అని సమాధానము చెప్పితిని. అప్పుడు ఆ ధర్మము అనుకొనించేయు. దరహాసవిలసితవదనుడైన మహాత్ముడు అనుమానో సగి భగవంతుడు మీపనికితోడ్పడు గాక అని దీవించెను. తమ దయ మాపనిలో తోడ్పడుగాక' అని నేనంటిని అనుమానంలోనే "ప్రజాసేవ" పత్రిక నావద్దనున్నది, దానిని మహాత్ముడుచూచి "పేరుకవబడలేదు కాబోలు! ఇదేమిపత్రిక" యని అడిగిరి "ఇది ప్రజాసేవనబడు తెలుగుపత్రిక ప్రతివారము నెల్లూరినుండివెలువడును సారస్వతమునట్ల మంచి యుపకారిణియైవెలువడుచున్నది. దీనికిసంపాదకులైన త్యాగాలి సుబ్బరామయ్యగారు మంచి భాషాభిమానులు" అని సమాధానంచెప్పితిని. అప్పటికికోరిన రెండునిమిషములకు ఎనిమిదినిమిషముల కాలము దనంగపట్టింది (ఆ) బెంగుళూరు నిముషముల) రెండవస్టేషనుకూడా వచ్చింది.

మహాత్మునితో మాటలాడుటయే నాకధికముగా నిముషములు భాషించినది గాని నిముషముల కాలము ఇదంతయును నాకు హిందీరాకపోవుటచేతం గ్లభాషలో జరిగినది. అంతస్టేషనులో రైలు ఆగగానే మహాత్మునివద్ద నుండి సెలవుతీసుకొని నా యథాప్రదేశమునకు వచ్చితిని.

మ॥ కలలో నైనదలంపలేదు "తమరి
 కాల్యంబు వందిట్టు మీ
 తోలి ఎక్స్‌ప్రెస్సువచ్చురంతమును ని
 త్తూరంగమం భావిపై
 మలరంగజానుతోడ భాషణము చే
 యంగ్గు లేదంచు" నే
 కలనా నేడిట్టు ప్రాప్తమయ్యెనో!
 భువి కర్మ చెప్పలేనింత యొక్క
గీ॥ ఆడిగినది రెండు నిమిషము లైన ఒదని
 మిత్రము లకాలు వ్యగధినిమేరనిచ్చి
 ఎంతయుఁ బ్రేమతోడ భాషించినట్టి
నీమహాదార తమదిధ్యానింప నెపుడు

ఈపద్యములుకూడా అప్పుడుగచించిన వేకాని చదువుటకు వ్యవధి లేకపోవుటచే నిప్పుడీపత్రికా ముఖముగా చదువరులకు ఎరుకపరచుచున్నాను.

—

కధియవారు సంస్థాన ప్రజల ఆశయములు

డాక్టరు పట్టాభిగారి అభిప్రాయము

అహమ్మదాబాదు, ఏప్రిలు 3:—

అఖిలభారత సంస్థానప్రజా మహాసభకు అధ్యక్షులగు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు కధియవారుసంస్థానములలో సంచారము చేసి నపిదప వారి అనుభవములను యీవిధముగా ప్రకటించిరి:

సీతారామయ్యగారు మార్చి 23 మొదలు ఏప్రిలు 3 వ తేదివరకు రేయింబవళ్ళు సంచారముచేసి ఆ ప్రదేశములకు వెళ్లియుండిరి. యెచ్చటికివెళ్లినను ప్రజలు ప్రస్తుత రాజకీయములలో ఉత్సాహమును అభినివేశమును ప్రకటించిరి. ప్రజలందరును సంక్షోభావస్థ కలిగిన జాతీయప్రబోధమువలననే కాంగ్రెసు ఎన్నికలలో గెలుపుగల్గినదని తెలిసికొనిరి. ప్రతిసంస్థానములోనివారును కాంగ్రెసులో ప్రత్యేకముగా తాలూకా, జిల్లాకాంగ్రెసు కమిటీలు యేర్పరచుకొనవలయునని తలచుచున్నారు. వారు కాంగ్రెసు సభ్యులైనందువలన ప్రయోజనము లేదనియు, వారివారి ఊళ్లలో సంస్థానప్రజా సంఘములు మహాసభలను జరుపుటవలననే సంక్షోభావము కలుగుననియు తెలిసినది.

కధియవారుప్రజలు నిర్మాణ కార్యక్రమములో కూడ ఇతరరాష్ట్రములకు వెనుకదీయుటలేదు. వారిలోని నూతనోత్సాహమునకును ఆశయములకును సంస్థానములు ఉద్ధురాలేదు. ఇట్టి పరిస్థితులలో సంస్థానములలోని ప్రజలుపరిపాలకులతో సంస్థాన సంబంధమైన విషయములలో అధికారముపొందుటకు కోరుచున్నారు. కావున స్వరాజ్యకాంక్షతోనున్న యీప్రజలకు కాంగ్రెసుతో సంపర్కముగల్గినగాని వారి ఆశయములు నెరవేరజాలవు. కాని సంస్థానాధీశులు కొన్నికట్టుదిట్టములతో లోనై కాంగ్రెసులో ఏకీభవించినచేగాని కాంగ్రెసువారితో సంబంధము కలుపుకొనదు.

—

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈ సంవత్సరము బ్యాంకుయొక్క 1911-1936 సిల్వరుజూబిలీజరుగును. 25 సంవత్సరములు అభివృద్ధికరమగు బ్యాంకింగు మ. ఘ. శ. నైజాంరాష్ట్రములోని బ్రాంచీలు హైద్రాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, పెదా, రాయచూరు, లాతూరు, వరంగల్

ఇతరబ్రాంచీలు:— అగ్రా. అహమదాబాదు, అమృతసర్, కలకత్తా, కాన్పూరు, కొచ్చిన్ కోయంబత్తూరు, ఢిల్లీ, ఢక్కా, గుంటూరు, గోరఖ్‌పూరు, హాపూరు, హైదరాబాదు (సింధు) జాంనగరు, కరాచి. లాహోరు. లక్నో లాయల్‌పూరు, మద్రాసు. నారాయణగంజ్, సాంద్రావా. రంగూన్. షోలాపూరు. సుక్కూరు. సర్‌గోదా. సూరత్—

యివిగాక దగ్గిరదగ్గిర 50 సబుఆఫీసులు. ఏ ఆఫీసులు ఇండియా మొత్తముమీదనున్నవి. దక్షిణయిండియా సెంటరులలో 40 ఏజన్సీ ఏర్పాట్లు వున్నవి. అన్నివిధములైన బ్యాంకింగుపనులు జరుపబడును.

ఇ. థామస్
ఏజంటు. హైదరాబాదు

మోసపోకుడు

T కస్తూరికి సరిపోల్చుచు, నకలు మందులుచేయుట ప్రారంభించినారు. కావున కస్తూరికొనునపుడు T మార్కుగల డబ్బీని పరీక్షించుడు. లేదేని మోసము జరుగును. కస్తూరి అమ్మువారందరివద్ద T యూర్కు-నిస్సాంఅత్తాలకుదొరుకును.

మేనేజర్ ,టి' కస్తూరిహౌస్
ఘూన్సీరాంబిల్డింగ్,
సిద్దంబజారు హైద్రాబాదు దక్కన్.

కమ్మకులస్థులగు వరులు కావలెను

1. కృష్ణాజిల్లా మామూలు పల్లం భూమి సారవంతమయినది 400 యకరములున్నూ, ఇదిగాక సంవత్సరమునకు సెయ్యిరూపాయిలు శిస్తువచ్చే వనతులుకలిగిన కమ్మగృహస్థునకు 15 సంవత్సరములు వయసుకలిగిన ఇద్దరుపురు బాలికలు కలరు. వారికి వివాహములు కావలసియున్నది. ఈ బాలికలు తండ్రిపోషణలో యున్నారు.

2. ఈ బాలికలకు ఒక్కొక్కరికి రు 4000 నాలుగువేల రూపాయీల రొక్కమున్నూ రు 8000 ఎనిమిదివేల రూపాయిలు కీమ్మతుగలిగిన్నీ యకరమునకు రు 1-5-10 శిస్తుమాత్రమే చెల్లించవలసిన డెల్టా మామూలు పల్లం భూమి యిక్కిలి ఒలవరచినది. ఒక్కొక్కరికి వదియకరములు ఆస్తియున్నది.

3. ఈకన్యలను వివాహమాడగోరిన కమ్మయువకులు మంచి ఆస్తిపరులుగా యున్నవారుగాని లేక, ఉద్యోగములు చేయువారుగాని వయసువ్రాసిన స్థితులకు తగినవరులుగా యున్నవారు, తమస్థితులను వివరముగా తెలుపుతూ వివరములనిమిత్తం,

వివాహ ఘ్యప్రోత్సాహిబేన C/o మేనేజరు కృష్ణాపత్రిక, మచిలీపట్టణం, కృష్ణాజిల్లా మద్రాసు ప్రెసిడెన్సీ అని వ్రాయవలయును.

రండి!

ఇండియా కాఫీగృహమునకు

ఇంపీరియల్ పోస్టాఫీసు ఎదుట

ఆబిడ్ రోడ్డు హైద్రాబాదు దక్కన్.

కాఫీ 0-1-0

ఫలాహారములు తగ్గింపుధరలలో

మొదటిపేజీ తరువాయి

ఆ కొట్టి భూతుగుర్త ప్రభుత్వముచే అనుసరించబడినను యొక పనికోపకరింప్క-రము చేసి తగ్గించి అప్పిచ్చినవారికి అతినష్టముల నికమ్ము కముగ అధి మునట్టుచేసి రైతుసు మూల ముమీద ప్రభుత్వమువారికి మాత్రమే బాకీయుండునట్లు ఏలచేయరు? ఒకవేళ అప్పిచ్చినవారు తము చేతగ్గించి ఇంకొకవంక అసలును పెంపుమొనవునే ఏర్పాటు చేయకుండుటకు బ్యాంకులకు రెండువిధముల ఆ... చేయుటయేయగును. మానవ బ్యాంకు... దండించునట్లు అట్టి అన్యాయముచేత ప్రోత్సాహము చేయుకుండెడి ... వాడును ఒక రోజు ... విశ్వాసముంచుటకు సాధ్యమైన ... చేయవలెను

మహారాష్ట్ర బ్యాంకులు, ... వ్యవసాయదారులకు ... తెలిసినవిషయమే. సాధారణముగా ... అవలంబించుచున్న విధానమేమనగా, ... వ్యవసాయదారుని భూమిని ... తీసికొని, వ్యవసాయదారుడు ఎట్లో తనజీవనము గడుపుకొనునట్లు చేయుచున్నారు. దానివలన వ్యవసాయము ... భూస్వాములు ... వ్యవసాయదారుల ... భూస్వాములు ... గ్రామములలోని బ్యాంకర్లు గాని ... నిజము కాదు ... ప్రభుత్వము ...

భూములు ... ఉండదు ... దుర్వ్యవసాయకునికి సహాయము అవసరమైయున్నదని ... కాని ఏ తక్షణ్రతమైన ఉద్దేశ్యమున్నను అసలేమీనష్టి ... హీనస్థితికి దెచ్చుటద్వారా ఉద్దేశింపబడినఫలితమును సాధించజాలము— దీనిపరిష్కారమునకై అర్థిక వ్యవస్థను సరద్దుబాటుచేసి బనియాకూడ తనకుకొంత ... ప్రభుత్వమువారుకూడ భారమును కొంత పంచుకొనుపక్షమున తన లాభమును వ్యవసాయకునికి పంచిపెట్టుటకు అవకాశము ఉండునట్లు చేయవలెను—

మొదటవర్ణింపబడినపనులు వ్యవసాయకుని క్షేమమునకై ఏమైన చేయవలెనని ప్రభుత్వము వారికిగల ఆందోళనను సూచించుచున్నవి— అందుకు ప్రభుత్వమువారు అభినందనీయులు.— కాని ఇతరప్రజల స్వాతంత్ర్యముల అన్యాయము గనష్టము కలిగించకుండ రైతును ఉద్ధరించుటకై మాటలుచెప్పక పని చేయుట ఇప్పుడు ముఖ్యావసరము—

వినారా?

— —

మహబూబునగరం జిల్లావాస్తవ్యులగు ఒక 60 యేండ్ల ముసలివారొకరు సుమారు రెండుసంవత్సరముల క్రిందట, ఉత్తరరామేశ్వర శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఒకపిల్లనిచ్చి వివాహము గావించియుండిరట. ఏకారణమువలననో తిరిగి కన్యాదాతగారు సికింద్రాబాదు వాస్తవ్యులగు ఇంకొకరికిచ్చి యింకొక వివాహము చేశాడని, యిటువలనే ప్రథమభర్తగారు, స్వకులస్థులకు విన్నవించు కరపత్రములు పంచారు. సికింద్రాబాదులో కొందరు యీవిషయంలో తర్జనభర్జనలు పడుచున్నట్లు తెలియుచున్నది. చూచారా? వరకట్నం, సనాతనీయుల మోసం, యిలాంటివాళ్లు ఒక మార్కెట్టును నిర్మించి, లైసెన్సులు పొందితే, యీలాంటి చిక్కులు రావనుకుంటాను.

* * *

సికింద్రాబాదులో ఒకధనికుడున్నాడు డెబ్బదిసంవత్సరములు పైబడిన వయోవృద్ధుడు, మంచి పైలాపచ్చీసులోనున్నాడు, కొవిఅత గాడు మూర్ఖుంతోతిరిగి శేవడానికి యిష్టపడిన హృదయంమాత్రం కావాలినాట్టుంది. మంచిలాటివిగ్రహం ముఖంపైన స్ఫోటకపుమచ్చలు పెదవులింగిం, చేతిలోకర్ర, కొళ్లకుపునవా చెడావులు ప్రతిరోజు వర్తకశాలకు గుర్రబండ్లో రాక, ఇతగానివిగ్రహాన్ని చిత్రించి "వినోది"ని పంపించామా యీమైనాబహుమానం తప్పకిచ్చుందనుకుంటాను, పాపం భార్యమొన్న పోయింది. తిరిగివివాహం చేసుకోవడానికి కార్య నిర్వాహకవర్గం తయారుచేశారు. ఆ కేసులని క యీముసలితనానికి పెళ్లెందుకయ్యా అని ప్రశ్నిస్తే నాకెవరిచేసి దిక్కెవ్వరు అని సమాధానంయిస్తూ మొన్ననే బ్రతిమాలుకన్నదనొక్కా నిక్కో, కమర్తుడిగి ఒహిప్పిలోదిగి, ఒకయువకుడికి అలవాటడే, ఆనేకపార్ట్లు సుఖమునేమి యోనెదిగి యిరవదిసంవత్సరాల చక్కనిచుక్కనిపెళ్లాడితలచిన కార్యం నెరవేరిందని బహుసంతోషముతో స్వస్థానానికి వస్తున్నాడని తెలిసి, కార్యనిర్వాహకవర్గము వారు రైలుస్టేషన్ కెళ్లి సన్మానించారు. పాపంయితగాడుపిల్ల చరిత్రను యిటీవలనే గ్రహించాడట. అలనాటు పడ్డయువకుడు పిల్లనునిర్బంధించగాచూచి యిదేమిటని పల్లతల్లివదుగగా యువకుడు పిల్లను గారు నన్నేయుంచుకున్నాడని జవాబుచెప్పి వదలితేగదా తాత అవృద్ధ అయ్యో? పెళ్లెందుకు చేసుకొన్నానురా బాబూ అని అంగలార్చాడు. తగినశాస్తి అయిందని సంఘసంస్కర్తప్రియులు నవ్వారు. యీదియేమి శాశ్వతమేమి కావలసిందివారికేగా? యీలాంటి ముసలోళ్లు యింతసొండిపట్లుయేప్రజాహిత కార్యమునకో వినియోగించిన యెంతబాగుండునో కదా?

నారదుడు

— —

సహారా ఎక్స్ట్రా

శుభ్రమైన నున్ననిక్షౌరములకొరకు సహారా ఎక్స్ట్రా బ్లేడును వాడుడు.

౫ బ్లేడ్లు గల పాకెట్ వెల 4 అణాలు

పోస్టుబాక్సు నెం. 154 బొంబాయి.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

ఫుల్టేజ్ సూటర్స్ ఫుల్టే అండ్ కాల్ల్ నాక్స్, గ్లౌజెస్ మొదలైన అన్ని రకములు కాట్టన్ అండ్ సిల్కులో, ఫ్రాక్స్ అన్నిరకములు, సిల్కు అండ్ కాటన్ దస్తీలు ఫర్ ఫోల్డింగ్, చెస్టర్ ఫోల్డింగ్, సాలార్ జంగ్ షేప్, కాశ్మీర్ ఫుల్టె మొదలైన అన్నిరకముల టోపీలు సిద్ధముగా దొరకును.

ముఖ్యముగా గమనింపుము:—ఆర్డర్లపై కోరినప్రకారం టోపీలనుయిరువదినాలుగుగంటలలో తయారుచేసి యివ్వగలము.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

బన్ స్టాంప్ కోటీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్షిణ

హిజ్ మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

తగ్గింపుధరలు

పేరు	మాడల్ నంబరు	మొదటివెల	తగ్గింపువెల
పోర్టబుల్	౧౨	రు ౧౦౦ లు	రు ౭౦ లు
రంగులలో చర్మము కప్పగలది	,,	,, ౧౧౦ ,,	,, ౯౦ ,,
మంచిఫేషనులో	,,	,, ౧౧౦ ,,	,, ౧౦౦ ,,

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును.

స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి. జి. చిమల్గి

జాంబాగు, హైదరాబాదు దక్కన్.

మీఅందము, ఆరోగ్యమునకు మార్గోసబ్బు కావలయును

ఈదినములలో ముఖ్యముగా మీఅందమును ఆరోగ్యమును కాపాడుకొనుటకు మార్గోసబ్బు కావలయును. గాలిలో ఎగురుచుండు దుమ్ము న్యగైరలను మీశరీరమునుండి పూర్తిగాతీసి శుభ్రముచేయనియెడల మొటిమలు, కురుపులు మొదలైన వికారములు గలిగి అందమును చెడగొట్టును.

మీముఖము, చేతులు, శరీరమును మార్గోసబ్బుతో శుభ్రముచేసి ఆరోగ్యమును కాపాడుకొనుము. ఇది అంటువ్యాధులను దూరముచేసి క్రిములనుహరించి చర్మమునందలి మురికిని ప్రతిసూక్ష్మస్థలమునను శుభ్రపరచి చర్మమును మెత్తగాను కాంతిగాను ఉంచును.

మార్గో (వేప) నూనె ఇసబ్బులో చేర్చబడియున్నది. ఈ నూనె శరీరమునకు మిక్కిలి ఉపయోగమైనదని అందరికిని తెలిసినవిషయమే. మీశరీరమును గజ్జి, తామర మొదలగు చెడువ్యాధులనుండి రక్షించును.

గ్రీష్మఋతులో, అన్ని వోట్లదొరకు అన్నివిధముల సుఖముగానుండు మంచి సబ్బులమీదికి ఒక్కటే

యీదినమే ఒకసబ్బు కొనిచూడుము

మార్గో సబ్బు

ఆరోగ్యమియిన టాయిలెట్

ది కలకత్తా కెమికల్ కంపెనీ, లిమిటెడ్ వారిచే

గుప్త పద్ధతిని తయారుచేయబడినది

దొరకుస్థలము:—కాధేవార్సుస్టోర్సు

బ్రాంచి, గుల్బర్గా దక్కన్. సుల్తాన్ బజారు, హైదరాబాదు-దక్కన్